క్లుప్తంగా

మజ్జిగ పంపిణీ



జనగామ రూరల్: వాసవీ వనితా క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు లగిశెట్టి ప్రమోద్‌కుమార్, వరునిధి, రవీందర్, నాగమణి, హరిశ్చంద్రగుప్త, లక్ష్మీనారాయణ, సోమరాజు, వీరలింగం తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ కరపత్రం ఆవిష్కరణ



జనగామ రూరల్: భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చేతిగుర్తుతో ఉర్దూ కరపత్రాన్ని శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కుమారుడు ప్రశాంత్‌రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో భువనగిరి మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్, అబ్బర్వర్ జమాల్ షరీఫ్, ఎండీ రఫీ, టిప్పు, శివరాజ్, అహ్మద్, నర్సింగరావు పాల్గొన్నారు

ఉరివేసుకొని వృద్ధుడి మృతి



నర్సయ్య (ఫైల్)

బచ్చన్నపేట : భూతగాదాలతో మనస్తాపం చెందిన ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై కంకల సతీష్‌కుమార్ కథనం ప్రకారం..గార్లపెల్లి నర్సయ్య(85)కు పెద్ద భార్య కుమారుడు, కోడలుతో భూతగాదా వివాదం కొనసాగుతోంది. ఈ విషయమై తీవ్రమనస్తాపం చెందిన నర్సయ్య తన ఇంటి వెనకాల ఉరివేసుకొని ఆత్మహత్మకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



స్టేషన్‌ఘన్‌పూర్: అంగన్‌వాడీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ ఎం.రాణి అన్నారు. డివిజన్ కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్–6లో శుక్రవా రం అన్నప్రాసన దినోత్సవ కార్యక్రమాన్ని ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారి బాబుకు అన్నప్రాసన చేపట్టారు. కాగా స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన గోనెల నాగరాజు అంగన్‌వాడీ సెంటర్‌కు ఫ్యాన్‌ను, ఆర్‌ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు దారం రాజు, ఉపాధ్యక్షుడు కాసాని రమేశ్ సెంటర్‌కు పది ప్లేట్లు, పది గ్లాసలను అందజేశారు.

బసవేశ్వరుడికి నివాళి

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో మహాత్మాబసవేశ్వరుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే లగిశెట్టి భిక్షపతి బాలమణి ట్రస్ట్ ఆధ్వర్యంలో గోమాత పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పాల్గొని గోమాత అష్టోత్తర శతనామావళి పఠించారు.

పరామర్శ

చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లికి చెందిన కీర్తి వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న టీపీసీసీ కార్యదర్శి సింగపురం ఇందిర, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ఆదేశాల మేరకు పార్టీ సీనియర్ నాయకుడు మాలోతు రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు ఆర్థికసాయం అందజేశారు.

కాంగ్రెస్ జనగామ ఎలక్షన్ ఏజెంట్‌గా ప్రశాంత్‌రెడ్డి

జనగామ: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తరఫున జనగామ నియోజకవర్గ ఎలక్షన్ ఏజెంట్‌గా యువనాయకుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి పేరును ప్రతిపాదించగా, ఎన్నికల అధికారులు ధ్రువీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపునకు పార్టీ కేడర్ అకుంఠిత దీక్షతో పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. బూత్‌ల వారీగా మెజార్టీ పెంచుకునేలా ఇంటింటా ప్రచారం చేపట్టామని చెప్పారు.

ఉపాధి పనులే ప్రచార వేదికలు

- మండలంలో ప్రచారం నిర్వహించని ప్రధాన పార్టీల అభ్యర్థులు



మెదం చెరువు తండా ఉపాధి పనుల వద్ద ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు (ఫైల్)

కొడకండ్ల : పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి గ్రామాల్లో నిర్వహిస్తున్న జాతీయ ఉపాధి హామీ పనులే ప్రచార వేదికలుగా ప్రధాన పార్టీలు మార్చుకున్నాయి. ఈసారి ఎన్నికల ప్రచారం గ్రామాల్లో పెద్దగా ఊసేలేకుండా పోయింది. వరంగల్ ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్న ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థులెవరు కూడా మండలంలో ప్రచారానికి నేటికి అడుగు పెట్టలేదు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ మాత్రం మండలకేంద్రంలో నిర్వహించిన బీజేపీ కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల మండలాల బూత్‌స్థాయి సమావేశంలో పాల్గొని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులు మాత్రం మండలానికి రానేలేదు. కాంగ్రెస్ పక్షాన ఎంపీటీసీ స్థానాల పరిధిలో కొడకండ్ల, ఏడునూతుల గ్రామాల్లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రచారం నిర్వహించగా పాకాల, కడగుట్టతండ, రామవరంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి ప్రచారం చేయగా గ్రామస్థాయి నాయకులు ఆయా గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రెండుమార్లు ఎంపీటీసీ స్థానాల పరిధిలో నాయకులు, కార్యకర్తల సమావేశాలను నిర్వహించి ప్రచారంపై దిశానిర్దేశం చేయగా నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి భారీ బహిరంగ సభలు లేకుండా జనాన్ని తరలించే పనిలేకుండా నయా పైసా ఖర్చు లేకుండా ప్రచార వేదికలుగా ఉపాధి పనులను ప్రధాన పార్టీలు ఎంచుకొని గ్రామాల్లో రోజువారి నిర్వహించే పనుల వద్దకెళ్లి తమ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. దీంతో మండలంలో ఎన్నికల ప్రచార సందడి లేకుండా పోయింది.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



జఫర్‌గఢ్: కూనూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా సంఘాల సభ్యులు

జఫర్‌గఢ్ : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఐకేపీ సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని కూనూర్‌లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలంటూ శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. వివిధ వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో నినాదాలు చేశారు. అనంతరం సీసీ నర్సింగం మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు ఎంతో పవిత్రమైందన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: ఓటు వజ్రాయుధం వంటిదని, ప్రతి ఒక్కరూ తమ ఓటును తప్పనిసరిగా వినియోగించుకోవాలని మాదారం గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుముల నర్మద అన్నారు. గ్రామంలో శుక్రవారం ఓటు హక్కుపై ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటును సద్వినియోగం చేసుకుంటామని గ్రామస్తులచే ఆమె ప్రతిజ్ఞ చేయించారు. మాజీ సర్పంచ్ గుడి రాంరెడ్డి, కారోబార్ ఉమ్మగోని రాజేష్, రేసుకుమార్, ఎండీ అస్లాం పాల్గొన్నారు.

దేవరుప్పుల : ఓటు హక్కు ప్రతి ఒక్కరి జన్మహక్కుగా భావించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి జిలుకర వెంకన్న అన్నారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. వంద శాతం ఓటరు నమోదు కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ జి వసంత, వీఓఏలు నల్ల అండాలు, పరవస్తు హేమలత, ఎండీ ఆస్మా, జక్కుల గంగరాజు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం పెరిగేలా చూడాలి



చిల్పూరు: సమావేశంలో పాల్గొన్న పల్లా

చిల్పూరు: గ్రామాల్లో ఈనెల 13న జరిగే ఎన్నికలో ఓటింగ్ శాతం పెరిగేలా చూడాల్సిన బాధ్యత బీఆర్‌ఎస్ పార్టీ బూత్ లెవల్ ముఖ్య కార్యకర్తలదేనని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాలలో శుక్రవారం పార్టీ మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్ గెలుపు కృషిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాజ్‌కుమార్, రంగు రవి, భీములు, ప్రవీన్, మాలోతు రమేష్, పిట్టల మహేందర్, రాజన్‌బాబు, హరీష్, ప్రవీణ్, క్రాంతి కుమార్, శాగ ఆటోశ్రీను పాల్గొన్నారు.

కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరించాలి

చిల్పూరు: పదేళ్ల కాలంలో బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన, చేయబోయే అభివృద్ధిని ప్రజలకు అర్థమయ్యేరీతిలో వివరించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సూచించారు. మండలంలోని వంగాలపల్లిలో శుక్రవారం బీఆర్‌ఎస్ మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌ను గెలిపించాలంటూ చేపట్టిన ఇంటింటి ప్రచారాన్ని ఆయన పరిశీలించారు. ప్రచారంలో చిట్యాల దయాకర్, అరూరి రవిచంద్ర, యాదగిరి, మోహన్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : పార్లమెంట్ ఎన్నికలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక కోసం వరంగల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేశగాని సతీష్‌గౌడ్ కోరారు. శుక్రవారం నర్సింగాపురంలో యువజన నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు.భానుచందర్, యాకేష్, మధు, సోమయ్య,భిక్షపతి, వెంకటయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

దేవరుప్పుల : తెలంగాణ సాధన ఉద్యమనేత డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ కోరారు. శుక్రవారం మడలంలోని ధర్మాపురంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. నేటి పాలకుర్తి బీఆర్‌ఎస్ రోడ్‌షోను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్‌స్లు కృష్ణమూర్తి, గండిపెల్లి యాకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవరాజు, వెంకన్న చిన్న యాదయ్య సుధాకర్ సైదులు పాల్గొన్నారు.

ఈదురు గాలులతో నష్టం



రైస్‌మిల్లులో ఎగిరిపోయిన రేకులు

బచ్చన్నపేట : మండలంలో భా రీగా వీచిన ఈదురుగాలులకు పలు వురి ఇళ్లపై కప్పులు ఎగిరిపోయిన సంఘటన శుక్రవారం జరిగింది. చిరుజల్లులు, భారీగా ఈదురు గాలులు రావడంతో ఇండ్లపై రేకులు ఎగిరిపోయాయి. అలాగే మండల కేంద్రం నుంచి జనగామ వెళ్లే దారిలో శ్రీమిత్ర ఆగ్రో ఇండస్ట్రీస్ రేకులు మొత్తం ఎగిరిపోయాయి. అలాగే వెయ్యి క్వింటాళ్ల ధాన్యం బస్తాలు తడిసిపోయాయి. ఈ ఘటనలో రూ.40 లక్షల నష్టం వాటిల్లిందని ఇండస్ట్రీస్ యజమానులు దొంతుల రాజు, రేణికుంట సుమన్, కొత్తపల్లి కిరణ్‌కుమార్, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



కొడకండ్ల : పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న సీఐ మహేందర్‌రెడ్డి

కొడకండ్ల : పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి కోరారు. మండలంలోని ఏడునూతుల, నర్సింగాపురం, రంగాపురం, కొడకండ్ల, జీబీతండ, హక్యాతండ, పాకాల, నీలిబండతండ, చెరువుముందుతండ, రామవరం, రామేశ్వరం, మొండ్రాయి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి ప్రజలకు సూచనలు చేశారు. ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై బండి శ్రావణ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

దేవరుప్పుల : ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత పాత్ర కీలకమని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ఎన్నికల నేపథ్యంలో నీర్మాల, బంజర, కామారెడ్డిగూడెం తదితర పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎస్సై ఎస్.చెన్నకేశవులు ఉన్నారు.

ఆరు గ్యారంటీలు కాదు..అన్నీ అబద్ధాలే

- ఉమ్మడి మండలాల కన్వీనర్ రాజిరెడ్డి

నర్మెట: ఆరు గ్యారంటీలు అంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీవి అన్నీ అబద్ధాలేనని వాయిదాలతో కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ ఈ ఎన్నికల్లో గట్టెక్కాలని సీఎం రేవంత్‌రెడ్డి చూస్తున్నారని ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరని బీఆర్‌ఎస్ ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి అన్నారు. మండలంలోని మచ్చుపహాడ్‌తోపాటు పలుతండాల్లో పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం ప్రచారం చేసిన ఆయన కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మవద్దని కేసీఆర్ కలలుగన్న బంగారు తెలంగాణ, సంక్షేమ పథకాల అమలు బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. భువనగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. భారీ మెజార్టీ సాధించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలిపించాలని సూచించారు. ప్రచారంలో మాజీ సర్పంచ్ రామిని శివరా జ్, గొల్ల పల్లి మురళి, రాజు, వెంకటయ్య, రాజశేఖర్, రాజు, కనకస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం



తరిగొప్పుల: అంకుషాపూర్‌లో ప్రచారం చేస్తున్న కిరణ్‌కుమార్‌గౌడ్, తదితరులు



బచ్చన్నపేట: డీసీసీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో చేరిన మాజీ ఉపసర్పంచ్ నరేష్

నర్మెట: బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషిచేసిన ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, రాష్ట్రం మరింత ప్రగతిని సాధించాలంటే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జనగామ నియోజకవర్గ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు, మచ్చుపహాడ్, డీసీ తండ, మాన్సింగ్‌తండ, ఆగాపేట గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు జనాదరణకు నోచుకున్నాయని ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాభివృద్ధికి ఆయన అడుగులు వేస్తున్నారని అన్నారు. ప్రచార కార్యక్రమల్లో జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఫరీదుల యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షుడు చెవుల పరశురాములు, మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి, సోషల్ మీడియా కన్వీనర్ బుర్రా రాజుగౌడ్, టౌన్ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, సీనియర్ నాయకులు అంజయ్య, బాలచందర్, నరేష్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి అభివృద్ధి చేస్తాం

తరిగొప్పుల : పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ఆదరించి గెలిపిస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారని కాంగ్రెస్ యువ నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంకుషాపూర్, బంజరుపల్లి, గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ విస్తృతస్థాయి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి

బచ్చన్నపేట : ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ అభివృద్ధికి పాటు పడుతున్న కాంగ్రెస్‌ను ఆదరించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వీఎస్‌ఆర్ నగర్, కట్కూర్ గ్రామాలకు చెందిన మాజీ ఉప సర్పంచ్ చవాన్ నరేష్, బీజేపీ పార్టీ నాయకులు అలాగే పలుపార్టీల నాయకులు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నల్లనాగుల వెంకటాచారి, పిట్టల శ్రీనివాస్, కమలాకర్ మల్లయ్య పాల్గొన్నారు. అలాగే కొడవటూర్‌లో చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని పార్టీ రాష్ట్ర నాయకుడు కిరణ్‌కుమార్ గౌడ్ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మల్లం శ్రీనివాస్, నీల రమేష్, లక్ష్మ య్య, రామయ్య, బుచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి, రవి, సిద్దులు పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి



చిల్పూరు: కడియం సమక్షంలో చేరిన వివిధ పార్టీల నాయకులు



దేవరుప్పుల: ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



పాలకుర్తి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



జనగామ రూరల్: బైక్ ర్యాలీ చేపట్టిన సీపీఐ నాయకులు



రఘునాథపల్లి: ప్రచారం చేస్తున్న లావణ్యకుమార్

పాలకుర్తి/పాలకుర్తి టౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజారిటీ సాధించి పాలకుర్తి నియోజకవర్గం సత్తా చాటాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దర్దేపల్లి, మల్లంపల్లి, పాలకుర్తి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రాజీవ్ చౌరస్తా నుంచి గుడివాడ చౌరస్తా వరకు భారీ జనంతో ర్యాలీ నిర్వహించారు. వరంగల్ అభ్యర్థి కడియం కావ్య విజయం సాధించాలని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కార్యదర్శి గిరగాని కుమారస్వామి, కుమారస్వామి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఈబీసీ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్, కృష్ణమూర్తి, హరీష్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల అభ్యున్నతి : కడియం

స్టేషన్‌ఘన్‌పూర్: కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేదలు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని ఇప్పగూడెం, అక్కపెల్లిగూడెం, ఛాగల్లు గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు శక్రవారం హనుమకొండలోని కడియం నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో ఛాగల్లు సర్పంచ్ పోగుల సారంగపాణి, నాయకులు శిరీష్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, ఎలిషన్, మందపురం ఎల్లగౌడ్, పల్లె రవి, సోమిరెడ్డి, కొమురెల్లి, బుచ్చిరెడ్డి, నాగయ్య, రాజు, వీరస్వామి, రాజిరెడ్డి, భిక్షపతి పాల్గొన్నారు.

దేవరుప్పుల : వరంగల్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేపట్టారు. శుక్రవారం దేవరుప్పుల పురవీధులు, కొత్తకాలనీ, గిరిజన తండాలతోపాటు ఉపాధి హామి కూలీల వద్దకు వెళ్లి పీఎంగా రాహుల్‌గాంధీ ఎన్నిక ఆవశ్యకతపై ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూరి రమేష్, చిలుకూరి నర్సయ్య, రాజుల రమేష్ , గౌడిశాల శ్రీను, గోలి మోహన్ రెడ్డి, అడిదల సోమిరెడ్డి, ఉప్పుల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటీకరణ వ్యవస్థకు పెద్దపీట వేసిన బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని సీపీఐ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ బలపరిచిన వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు బెజగం ఎల్లయ్య, సోమన్న, కుమార్, అనిల్, ఎల్లయ్య, పవన్, కృష్ణయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండలంలోని లక్ష్మీతండా మాజీ సర్పంచ్ పయ్యావుల లావణ్యకుమార్ పిలుపు చ్చారు. శుక్రవారం డమ్మీ ఈవీఎంతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. శ్రీను, ఎలేందర్, శ్రీను, పెద్ద శ్రీను, రఘుపతి,మదార్, పాల్గొన్నారు..

చిల్పూరు: కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని మండలంలోని వెంకటాద్రిపేటకు చెందిన నాయకులు అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలోఎంపీటీసీ ఎన్నకూస కుమార్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో మాజీ సర్పంచ్‌లు చల్లా రాజ మహేందర్‌రెడ్డి, కందుల రఘుపతి, జంగం యాదగిరి, నాయకులు శ్రీనివాస్, రత్నాకర్, రాజు,రవి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ గెలుపు కోసం సీపీఐ బైక్ ర్యాలీ

జనగామ రూరల్: భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ నుంచి బైక్ ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న మాట్లాడారు. కార్యక్రమంలోసుగుణమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యుడు మంగళంపల్లి జనార్థన్, సోమయ్య, మల్లయ్య, శ్రీశైలం, మధు, ఐలయ్య, మల్లేశం, యాకయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, పాల్గొన్నారు.

ఉపాధి పనుల వద్ద ప్రచారం

చిల్పూరు: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలంటూ ప్రచారం చేశారు. రమేష్, రాజు, రంజిత్‌రెడ్డి, రవీందర్, బాలరాజు, రాజన్న, రాజు, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

కూలిన గోడతో ప్రజల అవస్థలు



రోడ్డుపై ఉన్న ఇటుకలు, మట్టి కుప్పలు

జనగామ రూరల్: కూలిన గోడతో గత ఏడాది నుంచి ప్రజలు, వాహనాల రాకపోకలతో అవస్థలు పడుతున్నారు. పట్టణంలోని 28 వార్డు ఉప్పలమ్మ దేవాలయం సమీపంలో రైల్వేక్వార్టర్స్ ప్రహరీ గత ఏడాది వర్షాలు, ఇతర కారణాలతో కూలి రోడ్డుపై పడింది. అప్పటి నుంచి నేటికి రోడ్డుపై రాళ్ల కుప్పలు అలాగే ఉండడంతో వాహనాలు, పాదచారులు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వాటిని తొలగించకుండా చోద్యం చూస్తున్నారు. అధికారులు స్పందించి రాళ్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

నమ్మిన వాళ్లే మోసం చేసిండ్రు

లింగాలఘణపురం : బీఆర్‌ఎస్ పార్టీతో సర్వం బాగుపడి నమ్మకంతో ఉన్నవాళ్లే పార్టీకి మోసం చేశారని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ కార్యాలయంలో మండలస్థాయి మహిళల ఆత్మీయ సమ్మేళనానికి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ కడియం శ్రీహరికి డిప్యూటీ సీఎం, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అవకాశం కల్పించారన్నారు. ఆఖరికి కూతురు కావ్యకు సైతం ఎంపీ టికెట్ కేటాయించినప్పటికీ కాంగ్రెస్‌లో చేరి ప్రత్యర్థిగా రంగంలోకి దిగడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి మోసపూరిత రాజకీయాలకు భవిష్యత్‌లో ఎవరు పాల్పడకుండా ఓటుద్వారా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉద్యమనేతగా మచ్చలేని వైద్యులు సుధీర్ కుమార్‌ను ఎంపీగా గెలిపించి ఓరుగల్లు ప్రాధాన్యతను కాపాడాలని కోరారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే టి రాజయ్య, ఎంపీపీ జయశ్రీ ఉపేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కిరణ్‌కుమార్, ఎంపీటీసీ రాజిరెడ్డి, సోమలక్ష్మీ, దిశ సభ్యురాలు భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి మోదీని ప్రధాని చేయాలి



నర్మెట: పలు సంక్షేమ పథకాల అమలుతోపాటు భారత్‌ను అగ్ర రాజ్యాల సరసన నిలిపిన ప్రధాని మోదీని మరోసారి ప్రధాని చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, అసెంబ్లీ కన్వీనర్ బల్లా శ్రీనివాస్ కోరారు. మండలంలోని వెల్దండలో పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో భువనగిరి ఎంపీ బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ప్రచార కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు శాతెల్లి రాజు, బీజేవైఎం మండల ఉ పాధ్యక్షుడు బొల్లం అవినాష్, సోషల్ మీడియా కన్వీనర్ , కళ్యాణం మోహన్ బాషా, బూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిరణ్, వెంకటేష్, ప్రశాంత్, పాల్గొన్నారు.